
## దేశంలోనే 'సన్నబియ్యం' చరిత్రాత్మకం



మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం | 02 ఏప్రిల్ , 2025 | పేజీలు :08

# సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం కీలకం

- రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం
- అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా పథకాల అమలు
- మంత్రి పొన్నం ప్రభాకర్



2లో





## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి:ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు.మంగళవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని చౌక ధరల దుకాణంలో ఆదేవిధంగా దస్తురాబాద్ మండలం బుట్టాపూర్ గ్రామంలో,కడెం మండలం కన్నాపూర్ గ్రామంలో గల చౌక ధర దుకాణాలలో లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు పూర్తి స్థాయిలో అందించడమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారనీ తెలిపారు.పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.దొడ్డు రకం బియ్యం ఇస్తే ప్రజలు వాటిని పక్కదోవ పట్టించే విధంగా బ్లాక్ మార్కెట్లో అమ్ముకోవడం జరుగుతుందని,ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇప్పుడు ఏ ఒక్కరి బియ్యాన్ని అమ్ముకొరని అందరు తినడానికే వాడుకుంటారు అన్నారు. జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్,ఎమ్మార్వో సుజాత,పడిల భూషణ్,నిమ్మల రమేష్,కడెం,దస్తురాబాద్,మండలాల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

**ప్రజాపక్షం/-దస్తురాబాద్ :** రాష్ట్రంలో ప్రభుత్వ భూములు కాపాడేందుకే కమ్యునిస్టు పార్టీ(సిపిఐ) ఉన్నాయని అక్రమ అరెస్టులకు నిర్భంధాలకు భయపడేది లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ కార్యదర్శి భుక్య రమేష్ అన్నారు.మంగళవారం రోజు దస్తురాబాద్ పోలీస్ స్టేషన్ లో అరెస్ట్ చేసి తరలించారు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయాన్నే ఇంటికి వచ్చి అరెస్టు చేసి తీసుకుపోవడం పట్ల ఉద్యమాలు ఆపలేరని అన్నారు.పోలీసుల నిర్బంధంతో పాలన సాగడం సాధ్యం కాదని యూనివర్సిటీ భూములు అమ్మకాలు ఆపేందుకు విద్యార్థులతో కలిసి ఉద్యమం ఇస్తామని,ఎంతకాలం అరెస్టు చేస్తారో చూస్తామని అన్నారు.ఇప్పటికైనా పోలీసులు విద్యార్థుల ఉద్యమాలను అర్థం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ భూములను తాకట్టు పెడుతూ ఎక్కడా కూడా భూములు లేకుండా అడుగులు లేకుండా చేయడం పట్ల రేపు మనకే నష్టం జరుగుతుందని అన్నారు.

ఇప్పటికైనా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూముల అమ్మకాలను విరమించుకోవాలని కోరారు.

## అక్రమ అరెస్టు నిర్బంధంతో భయపడేది లేదు

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రమేష్



# నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** రాజీవ్ యువ వికాస్ పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి అన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వందశాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి రూ. 4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికి మాత్రమే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరు దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటిని టౌన్ వాళ్లయితే మునిసిపల్‌లో అందించాలని, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారైతే ఎంపిడివో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాల్లో, ఎంపిడివో ఆఫీసుల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడున్న సిబ్బంది తప్పనిసరిగా పిజికల్‌గా అప్లికేషన్లు తీసుకొని కరెక్టుగా ఉన్నది లేనిది చెక్ చేయాలని.. రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## 5న పుట్ట నారాయణ 47 వర్ధంతి



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన దివంగత పుట్ట నారాయణ 47 వ వర్ధంతి గోదావరిఖని మార్కండేయ కాలనీ గణేష్ నగర్ స్నేహ సాహితి సిద్దార్థ హైస్కూల్ దగ్గర స్వగృహంలో ఈనెల 5న నిర్వహించనున్నట్లు ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. ఈమేరకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం వర్ధంతి కరపత్రాలను సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమార స్వామి మాట్లాడుతూ 1978 లో గోదావరిఖనిలో జరిగిన బందు సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో 23 ఏళ్ళ సింగరేణి కార్మికుడు పుట్ట నారాయణ బలయ్యాడని అన్నారు. అప్పట్లో మృతుడు నారాయణ కుటుంబాన్ని ఆదుకుంటామని ఇచ్చిన హామీ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. నాలుగు దశాబ్దాలుగా మృతుని కుటుంభం సింగరేణి యాజమాన్యంపై న్యాయ పోరాటం చేస్తోందని, నారాయణ కుటుంబంలోకి ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 5న నిర్వహించే వర్ధంతి సభకు ప్రజా సంఘాల నాయకులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, విరసం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌరహక్కుల సంఘం నాయకులు బొంకూరి లక్ష్మ న్, సత్యనారాయణ, పుట్ట రాజన్న, రెడ్డిరాజుల సంపత్ పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్టు అక్రమం :పిడిఎస్‌యు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కారణాలు చెప్పకుండా విద్యార్థి సంఘాల కార్యక్రమాలు లేనప్పటికీ ముందస్తు అరెస్టు పేరుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సాంబతో పాటు వివిధ విద్యార్థి సంఘ నాయకులను తెల్లవారుజామున వారి ఇళ్లల్లో, కార్యాలయాలకు వెళ్లి అదుపులోకి తీసుకుని ప్రివెంట్ అరెస్టు చూపియయ్యడం హేయమైన చర్య అని పిడిఎస్‌యు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రమేష్ ఖండించారు. రాష్ట్రంలో ప్రజాపాలన నెలకొన్నదని ఎన్నికల సందర్భగా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నీటి మీద రాతలుగా చేసిందన్నారు. ఏడవ గ్యారంటీగా రాష్ట్రంలో నిర్బంధాన్ని అమలు చేస్తోందన్నారు. నియం త, రాచరిక పాలన అని గత ప్రభుత్వాన్ని విమర్శించిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గత ప్రభుత్వ పాలననే కొనసాగిస్తోందన్నారు. రాష్ట్రంలో విద్యారంగానికి నేటికీ మంత్రిని కేటాయించలేకపోయిందన్నారు. వేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యలకు నిలయాలుగా ఉన్నప్పటికీ వాటిని సందర్శించిన నాథుడే లేరన్నారు. విద్యారంగ సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఉస్మానియా యూనివర్సిటీలో ఉద్యమాల పట్ల ఆంక్షలు విధిస్తూ వైస్ చాన్సలర్ జారీ చేసిన సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేసినా, ఆందోళనలు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని భూములను బడా కార్పోరేట్ కంపెనీలకు లీజుకు ఇచ్చేందుకు పూనుకుంటూ వ్యతిరేకించిన విద్యార్థులను నిర్బంధించడం, దాడులు చేస్తూ అప్రజాస్వామిక పాలనను కొనసాగిస్తున్నారన్నారు. ప్రశ్నించే విద్యార్థి సంఘాల గొంతులను అణచివేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలని కోరారు. విద్యారంగ పరిరక్షణకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ఆలయ నిర్మాణానికి 'విఎన్ఆర్' విరాళం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** సాజిక సేవా కార్యక్రమాలను చేయడం ద్వారా ఎంతో తృప్తినిస్తుందని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో శ్రీలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ వారిచే ఏర్పాటు చేయబడిన ప్రత్యేక సమావేశానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయాలు నిర్మించడం వలన సమాజంలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, ప్రజలందరూ శాంతియుత జీవనాన్ని కొనసాగించేందుకు అవకాశం ఉంటుందని వారు చెప్పారు. విఎన్ఆర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎన్నో దేవాలయాలకు విరాళాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా చరిత్ర కలిగిన దేవాలయాల పునర్నిర్మాణం కోసం చేయూతనందించడం జరిగిందని తెలిపారు. ఈ సంధర్భంగా శ్రీలక్ష్మి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయానికి రూ.1,01,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బుర్ర శరత్ బాబు, కోశాధికారి సిహెచ్ జితేందర్‌రావు, ప్రసాద్, కిరణ్ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నరేందర్ రెడ్డిని కమిటీ ఆత్మీయంగా సత్కరించారు.

## నేత్రదానంతో ఇద్దరికి కంటిచూపు

**ప్రజాపక్షం/అంతర్గాం :** అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సింగరేణి విశ్రాంతి కార్మికుడు తోట రాజయ్య(62) ఆనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. రాజయ్య నేత్రాలు దానం చేస్తే మరో ఇద్దరు ఆంధులకు కంటి చూపు లభిస్తుందని అతడి కుటుంబసభ్యులకు బిజెపి రామగుండం నియోజకవర్గం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పోచంలు అవగాహన కల్పించారు. దీంతో కుటుంబసభ్యులు అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కె.ఎస్.వాసు ఆధ్వర్యంలో ఎల్.వి. ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నిషియన్ పి.ప్రదీప్ నాయక్ సహకారంతో రాజయ్య నేతాలు సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. నేత్రదానికి అంగీకరించిన రాజయ్య కుటుంబసభ్యులతోపాటు ఒప్పించిన కందుల సంధ్యారాణి, పోషంలను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్‌లు అభినందించారు.

## అంతర్గాంలో మిల్లు కార్మికుడి మృతి

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో మూతపడిన వీవింగు మిల్లు కార్మికుడు బోకం నాయుడు ఆనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. మిల్లులో పనిచేసిన కాలం నాటి వేతన బకాయిలు రాకపోవడంతో నాయుడు అస్వస్థతో మంచం పట్టాడు. వైద్య చికిత్సకై డబ్బులు లేక ఆనారోగ్యంతో మరణించాడు. నాయుడుకు రావాల్సిన వేతన బకాయిలు చెల్లించాలని అతడి కుటుంబాన్ని అదుకోవాలని బర్మా, శ్రీలంక కాందిశీకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇండిబెల్లి రవీందర్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## లక్ష్మీ వేంకటేశ్వర కల్యాణం



**ప్రజాపక్షం / మల్లాపూర్ :**మండలంలోని గుండంపల్లి గ్రామంలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండే స్వామివారి ఉత్సవ మూర్తులను పల్లకి సేవలో ఊరేగింపు నిర్వహించి కొండపై ఏర్పాటు చేసిన మండపంలో వేద మంత్రోచ్చరణల మధ్య అభిషేక అర్చనలు పూజలు నిర్వహించి కళ్యాణాన్ని కన్నుల పండువగా జరిపించారు. కాగా ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు హనుమాన్ దీక్షకులకు గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్సవాల్లో పాల్గొన్న వారిలో ఏడిఏ మనోహర్, బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పలత నరసయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజ తిరుపతి, మాజీ సర్పంచులు భూపెల్లి దేవయ్య, లక్ష్మా రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం కీలకం

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్దిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళలందరికి ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.లు 500కే గ్యాస్ సిలిండర్ పంపణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళమణులను కోటీశ్వరులుగా చేయాలని సదుద్దేశ్యంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాళుకు అదనంగా 500రూ.లు అందిస్తూ ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసికి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు.

### జిల్లాలోని 345 రేషన్ దుకాణాల ద్వారా..

రాష్ట్ర ప్రభుత్వం సోషియో ఎకనామిక్ సర్వేను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంక్‌ను ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20వేల కోట్ల రూపాయల రైతు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాల ద్వారా లక్ష 70వేల రేషన్ కార్డుల లబ్దిదారులకు 3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్దిదారులందరికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.

ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాభాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీతో పేదలకు అసలైన పండుగ

ప్రజాపక్షం/చొప్పదండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మండలం లోని అన్ని గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. అందులో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు వెదురుగట్టు లోని రేషన్‌షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా పేదల కడుపు నింపే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చాలా గొప్పదన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ పేద బడుగు బల హీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మరొక్కమారు రుజువైందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ఒల్లాల కృష్ణహరి, ముద్దం తిరుపతి గౌడ్, గుర్రం రాజేందర్ రెడ్డి, తోడేటి డేవిడ్, మారం శ్రీనివాస్, చిలుక సంజీవ్, మావురపు రాములు, దూస కైలాషపతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలున్నారు.



## భక్త అభయాంజనేయ దేవాలయం అధ్యక్షుడిగా గంగాం

ప్రజాపక్షం/జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణం లోని హనుమవాన్ వాడలోని శ్రీ భక్త అభయాంజ నేయ ఆలయం పాలకవర్గం ఎన్నికలు రసవత్త రంగా సాగాయి. ఆలయ సభ్యులు సంఖ్య 286 మంది ఓటు హక్కు వినియోగించుకోగా అ ధ్యక్షులుగా అడప గంగారాంను ఎన్నుకోవడం జ రిగింది. గత మూడు రోజులుగా ప్రచార పర్వంలో అభ్యర్థులు మునిగితేలారు. అధ్యక్షులుగా అడప గంగారాం150, సమీప అభ్యర్థి బూసి వెంకట్ రెడ్డి124, రాగా వెంకట్‌రెడ్డిపై 26 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా, ప్రధాన కార్యదర్శిగా జున్ను సం తోష్ 170, సమీప అభ్యర్థి నలవాల వెంకట్రాం 103పై 67 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కోశా ధికారిగా చిత్తారి లింగారెడ్డి 157, సమీప అభ్యర్థి జున్ను రమేష్118 రాగా, రమేష్ పై లింగారెడ్డి 39 ఓట్లు అధిక్యతతో గెలుపొందారు. ఉపాధ్యక్షు లుగా కూతురి నరేందర్ 186, తన సమీప ప్రత్యర్థి ర్యాగల కపిల్ 90 , కపిల్‌పై నరేందర్ 96 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఎన్నికల అధికా రులుగా మోర భూమారెడ్డి, ఎలిగేటి ఈశ్వర్, తుమ్మలపల్లి ప్రసాద్ వ్యవహరించగా, నేటి ఎన్ని కల నిర్వహణ మధు మునీంధర్, తోగిటి రాజేష్, సాయిని శ్రీనివాస్‌లు విధులు నిర్వహించారు

## సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన సుడా చైర్మన్



ప్రజాపక్షం/కొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కరీంనగర్ రూరల్ మండలం చెర్లభూత్కూరు గ్రామంలో ప్రా రంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుం టుందన్నారు. ధనవంతుడు పేదవాడు ఒకే రక మైన భోజనం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమ న్నారు. గతంలో దొడ్డు బియ్యం రీసైక్లింగ్ చేసి బిఆ ర్ఎస్ నాయకులు కోట్లు దండుకున్నారని విమ ర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ పేదలకు పట్టెడన్నం పెట్టాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పురు మల్ల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిని తిరుపతి, కాంరెడ్డి రాంరెడ్డి, నరేష్ రెడ్డి, నారా యణ గౌడ్, ఆర్ఐలు కనకరాజ్, వాస్తవిక్ గౌడ్, తిరుపతి గౌడ్, గంగయ్య గౌడ్, ప్రశాంత్ రెడ్డి, డీలర్ అనిత తదితరులున్నారు.

## సన్నబియ్యం పథకంతో ప్రజల కళ్లల్లో ఆనందం

ప్రజాపక్షం/వీణవంక: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన సన్నబియ్యం పథకంతో ప్రజల కళ్లల్లో ఆనందం వెల్లి విరుస్తోందని వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వీణవంక మండల కేంద్రంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరినీ సమానంగా చూడా లనే ఉద్దేశ్యంతో ధనికులు తినే సన్నబియ్యాన్ని పేదలకు అందించాలనే బృహత్తర పథకం ప్రవేశపెట్టారన్నారు. చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబులకు మండల ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సన్నవడ్లకు సైతం బోనస్ ఇవ్వడంతో రైతుల కళ్లల్లో ఆనందం కనిపి స్తోందని, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలలో ప్రజలం దరూ భాగం కావాలని జమ్మికుంట మార్కెట్ కమిటీ డైరె క్టర్ మాదాసి సునీల్, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, మండల యూత్ కాంగ్రెస్ సెక్రటరీ వోరం అఖిల్, కాంగ్రెస్ వీణవంక పట్టణ ఉపాధ్యక్షుడు మోటం శ్రీనివాస్, కార్యకర్తలు దాసారపు రమేష్, వోరం భాస్కర్, ప్రశాంత్ , దాసారపు సమ్మయ్య, లింగయ్య, హరీష్, రజనీ చంద్రకాంత్‌లు పిలుపునిచ్చారు. రేషన్ డీలర్లు రామిడి శ్రీనివాస్, ముక్రం తదితరులున్నారు.



## హెచ్‌సియు విద్యార్థుల అక్రమ అరెస్టు దుర్మార్గం




ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేస్తున్న నిర్ణ యాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ ఎదుట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ మాట్లా డుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారని తెలిపారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్‌సియు భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టిం దన్నారు. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్‌ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఎక్కడ ఉన్నాడో చెప్పకుండా ఫోన్ లాక్కొని హింసించి రిమాండ్ చేశారన్నారు. కనీసం నిరసనను సైతం తట్టుకోలేని ప్రభుత్వం అరెస్టు చేసి రిమాండ్ తరలించడం అత్యంత దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. తక్షణమే రిమాండ్ చేసిన వారిపై కేసులు ఎత్తివేయాలని, అక్రమంగా పోలీసు బలగాలను దింపి యూనివర్సిటీలలో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తోందన్నారు. తక్షణమే పోలీసు బలగాలను వెనక్కి పిలవాలని డిమాండ్ చేశారు. తక్షణమే అరెస్టు అయిన వారిని విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోగేశ్వర్, నాయకులు సందేశ్, భారత్, కళ్యాణ్, శివ, మహేష్, దత్తు, వసంత్, కిరణ్, దీక్షిత్, రాంకుమార్ తదితరులున్నారు.

## ఘనంగా ఎడ్లబండ్ల పోటీలు

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండ లంలోని చిల్వాకోడూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పర్వదిన సందర్భంగా జరు గుతున్న జాతర మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వ హించారు .ఈ పోటీలో వివిధ గ్రామాల నుండి వచ్చిన 15 ఎడ్ల బండ్లు పాల్గొనగా షకల్ల గ్రామానికి చెందిన దొన కొండ సుధీర్ మొదటి బహుమతి ,క్యాతం జితేందర్ జగ దేవ్ పేట రెండవ ,గుండు మల్లన్న తిరుమలాపూర్ మూడవ బహుమతులు గెలుచుకున్నారు.ఇట్టి ఎడ్లబండ్ల పోటీలను తిలకించడానికి గ్రామ ప్రజలు ,చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి వీక్షిం చారు.అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం చుట్టూ ఎడ్లబండ్లు ,ట్రాక్టర్లు తిప్పడం జరిగింది .ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్ ,వైస్ చైర్మన్ సింగారపు కొమురయ్య ,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరం ఏర్పాటు

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:ఘనంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు. బుగ్గారం మండల కేంద్రంలో మంగ ళవారం రోజు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించా రు. ఆయన జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభిమానులు సుమారు 50మంది రక్తదానం చేశారు. తద నంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రత్యేక అభి మానంతో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై పాట వ్రాయించి ఆయన జన్మదిన సందర్భంగా విడుదల చేయించారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపా ధ్యక్షులు సర్పాగౌడ్, యూత్ అధ్యక్షులు సిగిరి అంజిత్, మాజీ సర్పంచులు ఎన్నం కిషన్ రెడ్డి, సత్యనారాయణ రావు, సంతోష్ రావు, మాజీ ఎంపిటిసి రామ గౌడ్, జంగా శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, దేశవేణి శంకర్, కార్యకర్తలు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అభి మానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మంగళ వారం జననేత ప్రభుత్వ విప్ ,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో జన్మదిన వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకు న్నారు .అనంతరం మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి మాట్లా డుతూ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో సుఖ సంతోషాలతోవిరజిల్లుతూ మంత్రివర్గంలో చోటు దక్కా లని ప్రజలకు అందుబాటులో ఉండుకుంటూ ధర్మపురి నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న లక్ష్మణ్ కుమార్ సేవలు రాష్ట్రమంతా చేసేలా ధర్మపురి లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులు కావాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కునిశాంత్ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి ,మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్ ,రేవెల్ల సత్యనారాయణ గౌడ్ ,కాసారపు అరవింద్ గౌడ్ ,శనిగా రపు మల్లేశం ,కొండ వెంకటేష్ గౌడ్ ,హరికిరణ్ ,ఆవు నూరి శ్రీధర్ ,పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ ,బీసీ సెల్ అధ్యక్షులు కాసా గంగాధర్ , యూత్ అధ్యక్షులు పురం శెట్టి గౌతమ్ ,కాంగ్రెస్ నాయకులు రాపల్లి గంగన్నతదితరులు పాల్గొన్నారు .

## ఆదివాసీలపై దాడులను ఆపాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ఆదివాసీలపై దాడులకు వ్యతిరే కంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం రోజున పెద్దపల్లి బస్టాం డ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆదివాసీ హక్కుల సంఘీభావ పోరాట వేది క కన్వీనర్ లు ముడిమడుగుల మల్లన్న, జిన్నాం ప్రసాద్, గుమ్మడి కొమురయ్య, తాళ్లపల్లి లక్ష్మణ్, రామిళ్ల బాపు శ్రీపతి రాజగోపాల్ లు మాట్లాడుతూ ఆదివాసీలకు అన్ని ప్రతిపక్ష పార్టీలు,వామ పక్ష,పౌర,ప్రజాస్వామిక, వర్గాల ప్రజలు అండగా ఉండాలని పిలు పునిచ్చారు.అడవులలోని కొల్లాది సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్న దని, అందులో బాగాంగానే చిన్న పసి గుడ్డు మొదలు పండు ముసలి వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్న దని ఆరోపించారు. దీనికోసం ఆదివాసీలకు అన్ని వర్గాల ప్రజలు, దళితులు,మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, అసంఘటిత కార్మిక సంఘం బాపన్న , రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, ప్రజా ఫ్రంట్ జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం, కొంతం రాజు, రైతు సంఘం నాయకులు ఎరుకల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ విప్ అడ్లూరి జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం / ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ధర్మపురి పట్టణ, మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో తొలుత స్థానిక దైవం శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయంలో విప్ అడ్లూరి పేరిట అర్చన జరిపించారు. అనంతరం స్థానిక నందిచౌక్ కూడలి వద్ద భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల సమక్షంలో మండల అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, ఉపాధ్యాక్షుడు వేముల రాజేష్, పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేష్‌లు భారీ కేక్ కోసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ గెలిచినా ఓడినా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడి ప్రజల అభిమానాన్ని చూరగొన్న ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంపూర్ణ ఆరోగ్యంతో మరెంతో కాలం ప్రజాసేవలో ముందుకుసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలుముల లక్ష్మణ్, జక్కు



రవీందర్, జె. సుముఖ్, ఎస్. ప్రసాద్, కస్తూరి శ్రీనివాస్, ఎస్. గణేష్, రఫియొద్దిన్, షబ్బీర్, జి. సాగర్, వి. లక్ష్మణ్, జి. సత్యనారాయణ, మొగిలి, గాజు రాము, ఏ. మహేందర్, జి. రవీందర్, ఏ. శ్రీనివాస్, ఆర్. సాయి పాల్గొన్నారు.

**అనాథ పిల్లలకు ఆర్థిక సాయం**

ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన పుట్ట నర్సయ్య గతంలో మృతి చెందగా ఆయన భార్య జమున మూడు క్రితం చనిపోయింది. దీంతో వారి ఇద్దరు పిల్లలు రాజేష్, శరత్ అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మంగళవారం వారి వద్దకు వెళ్లి మండల కాంగ్రెస్ పక్షాన రూ.లు 21వేల ఆర్థిక సహాయాన్ని అధ్యక్షులు సంగనబట్ల దినేష్ బాధిత పిల్లలకు అందజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం / ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయగా, ఎస్సై గణేష్, ముదిరాజ్ జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ ముదిరాజ్ మండల నాయకుల చేతుల మీదుగా మృతుని కుటుంబానికి పదివేల రూపాయలు, 50కేజీల బియ్యం అందజేశారు. ముదిరాజ్ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్ మాట్లాడుతూ 33 జిల్లాల ముదిరాజుల వేదిక ద్వారా సోషల్ మీడియాలో మిత్రుల నుండి నిరుపేద మృతుని కుటుంబానికి తోచినంత సహాయంతో చేసిన ముదిరాజ్ సోషల్‌మీడియా సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే గతంలో కూడా ఎంతో మంది ముదిరాజు నిరుపేద కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఆదుకుంటున్న ముదిరాజ్ సభ్యులకు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గొడుగు శంకర్, మత్స్యశాఖ డైరెక్టర్ గాడిచెర్ల దేవయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, కంచం నర్సింలు, పిట్ల విట్టల్, చీకోటి నర్సింహులు, అన్నవేని రాములు, జాల భిక్షపతి, గీస భిక్షపతి, రంజాన్ నరేష్, మండల కాంగ్రెస్ నాయకులు ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## 3న దొడ్డి కొమురయ్య విగ్రహ విష్కరణ

ప్రజాపక్షం / ముస్తాబాద్ : ముస్తాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎదుట రోడ్డు కూడలిలో మండల యాదవ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య నూతన విగ్రహాన్ని 98వ జయంతి సందర్భంగా 3 ఏప్రిల్ గురువారం రోజున దొడ్డి కొమురయ్య విగ్రహ విష్కరణ ఉంటుందని ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముస్తాబాద్ మండల యాదవ కురుమ సంఘం నాయకులు తెలిపారు. యాదవ కురుమ మండల అధ్యక్షుడు రాగం నాగరాజు, పట్టణ అధ్యక్షుడు ఎలుసాని దేవయ్య, ప్రధాన కార్యదర్శి తాడెపు రవి, కోశాధికారి తాడెపు అనిల్, యాదవ కురుమ సంఘం యూత్ నాయకులు కోడె శ్రీనివాస్, బైతి నవీన్, తాడెపు ఎల్లం, బొమ్మన అంజనేయులు, శీలం ప్రశాంత్, బందారి యాదగిరి, పింజార్లకళ్యాణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరందించి రైతుల పంటలను కాపాడండి

బిజెపి కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్: కరీంనగర్ రూరల్ గ్రామాల్లో, కొత్తపల్లిలో సాగునీరు లేక కోతకు వచ్చిన పంటలు కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే చివరి ఆయకట్టు వరకు నీళ్ల అందించడానికి చర్యలు చేపట్టి, రైతుల పంటలను కాపాడాలని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అన్నాడి రాజిరెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నీళ్ల లేక ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నాడి రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ఉన్న డి 93 కాలువ ద్వారా నీరు అందక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. ఇట్టి కాలువ ద్వారా ప్రధానంగా చివరి ఆయకట్టు గ్రామాల వరకు పొలాలకు నీరు అందక వందల ఎకరాలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయన్నారు. నీళ్ల లేక పంటను కాపాడుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డి 93 కాలువకు అందాల్సిన నీరు అందని కారణంగా కాలువ మీద ఆధారపడి పంటలు వేసుకున్న రైతులు, నీరు అందక నష్టాల పాలవుతున్నారని, ప్రస్తుతం ఇక్కడి ప్రాంతంలోని పంట పొలాలు ఎండిపోయే స్థితికి వచ్చాయన్నారు. కొత్తపల్లి మాజీ ఎంపిపి వాసాల రమేష్, మాజీ బిజెపి పట్టణ అధ్యక్షుడు శేఖర్, లక్ష్మారెడ్డి నరసింహారెడ్డి, హరిప్రసాద్, మహేందర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్, బోనాల మోహన్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు చిట్కూరు శ్రీనివాస్, వేముల చంద్రశేఖర్, రవి ప్రసాద్‌లతో పాటు రైతులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: రేషన్ పంపిణీ విషయంలో వాస్తవాలను దాచిపెట్టి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కిలో బియ్యం కోసం రూ.40 ఖర్చు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం పది రూపాయలు కలిపి తామే సన్నబియ్యం అందిస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి, నేతలకు సిగ్గుండాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దమ్ముంటే రేషన్ బియ్యంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంతో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా లభించే బియ్యం రూ. 10000 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులచే సరఫరా చేస్తున్నవేన్నారు. రైతుల నుంచి సేకరించే బియ్యానికి, సంచులకు, సంచులను కుట్టే తాడుకు, రవాణాకి, కూలీలకు కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందన్నారు. ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అప్పుకి వడ్డీతో సహా కేంద్రమే భరిస్తుందన్నారు. అలాంటప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తామే సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ట్లు సోకులు పడుతూ ఏదో ఉద్ధరించినట్లు, సాధించినట్లు గొప్పలు చెప్పుకోవడానికి సిగ్గుండాలన్నారు. కరోనాకాలం నుంచి నేటి వరకు ప్రజలందరికీ మోడీ ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం అందించి అండగా నిలుస్తుందన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం అందించేది కేంద్రం అయితే రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుందని ఆయన ఘాటు విమర్శించారు.

## హెచ్‌సియు వెళ్తున్న బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు



ప్రజాపక్షం / కోనరావుపేట : హెచ్‌సియు భూములను ప్రభుత్వం అమ్మకుండా ఉండాలని బిజెపి ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ వెళ్తున్న బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం ఖజానా కోసం అర్ధరాత్రి జెసిబిలను పెట్టి చదును చేస్తుందని దానిని అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారని, ప్రకృతిని నాశనం చేస్తు అందులో ఉన్న వందలాది వన్యప్రాణులను పొట్టనపెట్టుకుంటున్నారని ఇప్పటికైనా ఇలాంటి దుర్మార్గపు చర్యలు ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో బిజెపి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి భూములను అమ్మకుండా కాపాడుతామని అన్నారు. ఇక్కడ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు చల్లా జితేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పొన్నం మహేష్‌లు ఉన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి గడువు పెంపు

ప్రజాపక్షం/సారంగపూర్: జగిత్యాల జిల్లా సారంగపూర్ మండల కేంద్రంలో రాజీవ్ యువ వికాస్ పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడివో చౌడారపు గంగాధర్ తెలిపారు. అర్హులైన వారు ఏప్రిల్ 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని నిరుద్యోగ యువతకు 50 వేల రూపాయల లోపు రుణం వందశాతం మాఫీ. లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ. లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ, 2 లక్షల రూపాయల నుంచి రూ. 4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తోందని రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారని తెలిపారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలలోపు ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న తర్వాత దాని జిరాక్స్‌ని మండల పరిషత్ సారంగపూర్ కార్యాలయంలో నేరుగా అందించాలన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాపక్షం/బీర్‌పూర్: జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో కుల సంఘ పెద్ద మనిషిగా పూదురి లక్ష్మణ్ మాదిగను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ సంఘానికి అండగా ఉంటూ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. తాన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు సుద్దాల తిరుపతి మాదిగ, ఎంఆర్‌పిఎస్ గ్రామ అధ్యక్షులు గోడిసెల మురళి మాదిగ, పూదూరి రవి మాదిగ, పూదూరి నర్సయ్య మాదిగ, పూదూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## రెండు రోజులు ఫోటో స్టూడియోలు బంద్

ప్రజాపక్షం/చొప్పదండి:ప్రింటింగ్, ఇంకు, పివిసి ధరలు పెరిగినందున ఫోటో స్టూడియో ధరల పెరుగుదలకై చొప్పదండి మండలంలో బుధ, గురువారం రెండు రోజుల పాటు ఫోటో స్టూడియోలు బంద్ ఉంటాయని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ తెలిపారు. స్టూడియోలలో పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, ఫోటో ఫ్రేమ్స్ ధరలు పెంచడానికి రెండు రోజుల పాటు బంద్ నిర్వహిస్తున్నామని, కస్టమర్లు, ప్రజలు సహకరించాలని కోరారు. ఉపాధ్యక్షుడు నాంపల్లి నరేష్, కోశాధికారి సామల కిషోర్, ప్రధాన కార్యదర్శి తెలుకుంట్ల వేణు, ప్రచార కార్యదర్శి పెద్దెల్లి శ్యామ్, సభ్యులు సిరిపురం శ్రీనివాస్, తాటిపల్లి శివ, పెద్ది శ్రీనివాస్, నెల్లి శేఖర్, వద్లూరి శశి, సుధాకర్, మహేష్, మామిడాల చింటు తదితరులున్నారు.

## గుడి వార్షికోత్సవానికి హాజరు

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :మండలంలోని బొప్పాపూర్ గ్రామంలోని హనుమాన్‌గుడి వార్షికోత్సవానికి ఎల్లారెడ్డిపేట సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణారెడ్డి మంగళవారం హాజరయ్యారు.ప్రజలు సుభిక్షంగా యోగ క్షేమాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ సంవత్సరం పరిపాలన సౌలభ్యంగా ఉండాలని దేవున్ని ప్రార్థించారు. కార్యక్రమానికి సెస్‌డైరక్టర్ వర్సకృష్ణహరి,బీఆర్ఎస్ నాయకులు ఎనుగందుల నర్సింహులు,కాంతారావు,తదితరులున్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :ఎల్లారెడ్డిపేట మండలంలోని కొత్తబస్టాండ్ వద్ద ఆటో యూనియన్ అధ్వర్యంలో చలివేంద్రం శిబిరం ఏర్పాటు చేశారు.ప్రయాణికుల సౌకర్యార్థం మంచి కార్యక్రమం ప్రారంభించారు.చల్లని కూల్‌మినరల్ వాటర్‌ను ఏర్పాటు చేశారు. ఆటో యూనియన్ అధ్యక్షులు సభ్యులు బోగశ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు బందారి బాల్‌రెడ్డి,జర్నలిస్టులు జగదీశ్వర్,ముత్యయ్య గౌడ్, ఆటో యూనియన్ సభ్యులు గడ్డం శ్రీనివాస్,సంజీవ్,రవీందర్,రమేష్,చెన్నిగోపి,అనుపమల్లయ్య,రాజశేఖర్,శ్రీకాంత్,చెన్నిబాలయ్య,గుండంశ్రీను తదితరులున్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభం

ప్రజాపక్షం / మందమర్రి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పర్వదినాన రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన సందర్భంలో మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించారు. చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి వీడియో కాల్ ద్వారా పట్టణంలోని రేషన్ షాపుల వద్ద ఈ పథకం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గద్దం రజని, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి జమీల్, రాచర్ల రవి, బండి శంకర్ గౌడ్, బీరం శ్రీనివాస్, నవీన్, శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కోనూరులో సన్న బియ్యం పంపిణీ

### పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పథకం

ప్రజాపక్షం/ కాసిపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడావి వెంకటేష్ పేర్కొన్నారు. కాసిపేట మండలంలోని కోనూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పార్వతి మల్లేష్, మాజీ సర్పంచ్ అప్పని ప్రభాకర్, అప్పని శ్రీను, అనంతచారి, ముత్యాల నగేష్, చెల్లె రవి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 ఉద్యోగం సాధించిన అనిల్ కుమార్

ప్రజాపక్షం/ జన్నారం : జన్నారం మండల కేంద్రానికి చెందిన నగురు హరిదాస్, భాగ్యలక్ష్మి దంపతుల మూడవ కుమారుడు నగురు అనిల్ కుమార్ ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 161వ ర్యాంకు సాధించి గ్రూప్ 1 ఉద్యోగానికి ఎంపిక య్యారు. గత ఏడాది గ్రూప్ 4 పరీక్షల్లో ఉత్తీర్ణుడై ఉస్మానియా యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

# అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య పాలనా ?

### పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య పాలనా కాదని, నిర్బంధ పాలన అని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీ చార్జి, క్యాంపస్ భూములను లాక్కోవడాన్ని ఖండిస్తూ విద్యార్థులకు మద్దతు ప్రకటించిన పిడిఎస్‌యు నాయకులను మంగళవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఏడో గ్యారెంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆరోపించారు. దీనిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటుందని, ఇది ముమ్మాటికి అప్రజాస్వామికమైన చర్యని, విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు, పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ యూనివర్సిటీ భూములను బడా కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం పూనుకుందని ఆరోపించారు. లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కేసు నమోదు చేస్తూ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పెంచికల్ పేటలో మహంకాళి జాతర పోస్టర్ల ఆవిష్కరణ



ప్రజాపక్షం/ పెంచికల్ పేట : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలోని కనకదుర్గ దేవి స్వయంభూ శ్రీ మహంకాళి దేవస్థానంలో ఈ నెల 12, 13వ తేదీల్లో అమ్మవారి పుట్టిన రోజు, శివ పార్వతుల కళ్యాణం జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహోత్సవానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం పెంచికల్ పేట మండల కేంద్రంలో అమ్మవారి భక్తులు ఆవిష్కరించారు. ఆలయంలో కాలభైరవ స్వామి, శనీశ్వర స్వామి, నాగదేవత, అరుణాచల శివుడు విగ్రహాలు వెలసి ఉన్నాయి. అలాగే రెండవ చాందాగా గుర్తింపు పొందిన గుహలో అమ్మవార్లను భక్తులు దర్శించుకుని ఆశీర్వాదం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు సంజీవ్, సుధాకర్, ప్రసాద్, రాజేష్, తిరుపతి, సుగుణకర్, ఇస్తారి, కమలాకర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదవారి ఇంటి చెంతకు సన్న బియ్యం

### డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ



ప్రజాపక్షం/ మంచిర్యాల : రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం చేరాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక పథకాన్ని ప్రారంభించారని మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అన్నారు. మంచిర్యాల ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని పాత మంచిర్యాల రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకమని, పేదల గుండెల్లో నిలిచిపోయే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబంలో ప్రతి రోజూ పండుగ వాతావరణం నెలకొనేలా ఈ పథకం రూపుదిద్దుకుందని, పేదల కడుపు నింపాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాత మంచిర్యాల ప్రజలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తాం

### జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్




ప్రజాపక్షం/ శ్రీరాంపూర్ : ఉద్యోగులు, అధికారుల సమిష్టి కృషితో 202526 ఆర్థిక సంవత్సరానికి శ్రీరాంపూర్ ఏరియాకు నిర్దేశించిన 65,16,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ, మార్చి నెలలో ఏరియాలోని గనులు రికార్డు స్థాయిలో 147 శాతం ఉత్పత్తి సాధించాయని, మార్చి 28, 31 తేదీల్లో 10 రేకుల బొగ్గు డిస్పాచ్ చేసినట్లు తెలిపారు. డిసెంబర్ నెలలో ఎస్ఆర్‌పి ఓసిపిలో 176 శాతం ఉత్పత్తి సాధించారని, గత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌కె 6, ఆర్‌కె న్యూటెక్, ఎస్ఆర్‌పి ఓసి 2 గనులు 100 శాతానికి పైగా ఉత్పత్తి సాధించడం హర్షణీయమని పేర్కొన్నారు. మార్చి నెలలో ఆర్‌కె 5 గని 103 శాతం, ఆర్‌కె 6 గని 106 శాతం, ఆర్‌కె 7 గని 102 శాతం, ఆర్‌కె న్యూటెక్ గని 115 శాతం, ఎస్ఆర్‌పి 1 గని 67 శాతం, ఎస్ఆర్‌పి 1 గని 87 శాతం, ఐకె 1ఎ గని 82 శాతం ఉత్పత్తితో భూగర్భ గనులు 95 శాతం ఉత్పత్తి సాధించాయని తెలిపారు. ఎస్ఆర్‌పి ఓసిపి 168 శాతం, ఐకె ఓసిపి 152 శాతం ఉత్పత్తితో శ్రీరాంపూర్ ఏరియాలో మొత్తం 147 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని వెల్లడించారు. ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్‌కె 6, ఎస్ఆర్‌పి 1 గనులు మూతపడనున్నట్లు తెలిపారు. ఐకె ఓసిపిలో నిర్దేశిత బొగ్గు ఉత్పత్తికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఏరియాలో ఇప్పటి వరకు 3,784 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలను జారీ చేసినట్లు, 278 మంది గైర్హాజర ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎన్. సత్యనారాయణ, డిజిఎం పర్సనల్ పి. అరవిందరావు, డిజిఎం ఐఇడి చిరంజీవులు, సీనియర్ పిఒ పి. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి, దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

ప్రజాపక్షం/ నస్పూర్ : జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మహనీయుల వర్ధంతి, జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎ. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2వ తేదీ ఉదయం 11 గంటలకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి, 3వ తేదీ ఉదయం 11 గంటలకు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, అధికారులు, సంఘ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

## సింగరేణి ఉద్యోగుల మెడికల్ కార్డు దరఖాస్తు గడువు పెంపు

ప్రజాపక్షం/ మందమర్రి : సింగరేణి సంస్థలో పనిచేసిన రిటైర్డ్, అన్ఫిట్, మరణించిన ఎన్‌సిడబ్ల్యుఎ ఉద్యోగుల సిపిఆర్ఎంఎస్, ఎన్ఈ మెడికల్ కార్డు దరఖాస్తు గడువు 31 మార్చి 2025 నుంచి 15 ఏప్రిల్ 2025 వరకు పెంచినట్లు సింగరేణి యాజమాన్యం తెలిపింది. ఈ అవకాశాన్ని అర్హత ఉన్నవారు వినియోగించుకోవాలని సూచించింది. మెడికల్ కార్డు పొందేందుకు రూ. 60,000లు ఎంప్లాయ్ కంట్రిబ్యూషన్ కింద చెల్లించాలని పేర్కొంది. గడువు ముగిసేలోగా సంబంధిత గనులు, డిపార్ట్మెంట్ల సంక్షేమ అధికారులు లేదా ఆఫీసు సిబ్బందికి అవసరమైన పత్రాలతో దరఖాస్తులు అందజేయాలని తెలియజేసింది.

## నేడు జైనూర్ వార సంతల వేలం

ప్రజాపక్షం /జైనూర్ : మండల కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే తైబజార్, పశువుల సంతలను ఏప్రిల్ 2న జైనూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 202526 ఆర్థిక సంవత్సరం గాను వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ ఇఒ ఆనంద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాట లో గిరిజనులకు మాత్రమే పాల్గొనాలని, గిరిజనేతరులకు అవకాశం లేదని పేర్కొన్నారు. ఆసక్తి గల వేలం దారులు తైబజార్ కు రూ. 50 వేలు, పశువుల సంతకు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు. పంచాయతీ నిబంధనలకు ప్రకారంగా వేలంపాట నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## కన్నుల పండువగా హనుమాన్ ఏకాదశ దీక్షలు



ప్రజాపక్షం / ఆసిఫాబాద్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో 500 మంది భక్తులు ఏకాదశ దీక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటల నుండి అర్చకులు ఒజ్జల శిరీష్ శర్మ, శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, ఆంజనేయస్వామి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామ పూజ నిర్వహించారు. దీక్షాపరులకు మాలధారణ కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం కాషాయమయగా మారింది. భక్తులు జై శ్రీరాం, జై హనుమాన్ నామస్మరణతో శబ్దించడంతో సమయం గడిచింది. అనంతరం మంగళహారతి, మహామంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా, దీక్షా కాలంలో స్వాములు పాటించవలసిన నియమ నిబంధనలను భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గుండావెంకన్న, ధర్మపురి వెంకటేశ్వర్లు, పిన్నా వివేక్, ఎకిరాల శ్రీనివాస్, రావుల నారాయణ మూర్తి, లక్ష్మణమూర్తి, గణపతి, ప్రకాష్, దీక్షాస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ..



**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సన్న బియ్యం పంపిణీ కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చిందని కాంగ్రెస్ నాయకులు సత్యపాల్ రెడ్డి పేర్కొన్నారు.సారంగాపూర్ మండలంలోని యాకర్ పెల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణి ప్రారంభించారు. ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణి చేయడం జరిగిందన్నారు.వసతి గృహాలతో పాటు ప్రజలందరికీ సన్న బియ్యం అందిస్తున్నామన్నారు. బియ్యం అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ,,,



**ప్రజాపక్షం/సోన్ :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సన్న బియ్యం పంపిణీని మంగళవారం సోన్ తాసిల్దార్ మల్లేష్ బొప్పారం గ్రామంలోని ప్రారంభించారు.వీరు మాట్లాడుతూ రేషన్ కార్డ్ కలిగిన ప్రతి ఒక్కరికి చౌక ధరలు దుకాణం ద్వారా సన్న బియ్యం అందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమంతు,శ్రీనివాస్ సరికిల గంగన్న,అంబేకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం..

ఎఎంసి చైర్మన్ భీమ్ రెడ్డి..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం నిర్మల్ రూరల్ మండలం భాగ్యనగర్ గ్రామంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం కార్యక్రమం ప్రారంభించారు.రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని అయన పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.నిర్మల్ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణి కార్యక్రమం మంగళవారం భీమ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ వైస్ ఎంపీపీ విలాస్,కుంట పద్మాకర్,నెలయిపేట మాజీ సర్పంచ్ సాయన్న,తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాపన్నగౌడ్ 365 జయంతిని గ్రామ గ్రామాన జయప్రదం చేయండి:అమరవేణి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** దళిత బహుజన విప్లవ వీరుడు మొగలు పాలకులను తరిమి కొట్టిన యోధుడు బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 365వ వర్ధంతి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన బడుగు బలహీన వర్గాల ప్రజలను కలుపుకొని గౌడ కులస్తులు విజయవంతం చేయాలని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు,తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్,మోకుదెబ్బ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్ పిలుపు నిచ్చారు.రాష్ట్రంలోని గౌడ కులస్తులు రాజకీయ పార్టీలకు అతీతంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రా లలోని గ్రామాలలో పట్టణాలలో వాడ వాడల పాపన్న విగ్రహాలు ఉన్నచోట విగ్రహాలకు పూల మాలలు వేసి లేని వద్ద పాపన్న చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని పాపన్న పోరాట చరిత్రను ప్రజలందరికీ వివరించి బీసీ లకు రాజ్యాధికారం వచ్చేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# సన్నబియ్యం పంపిణీలో ముధోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్



ప్రజాపక్షం/కుంటాల : ఉన్నత వర్గాలు తినే సన్నబియ్యం పేదలకు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనియమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ అన్నారు. మంగళవారం కుంటాల మండలం లోని అంబకంటి, కుంటాల గ్రామాల్లో రేషన్ షాప్ ల్లో సన్నబియ్యం పథకాన్ని ఆయన ప్రారంభించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ,రైతు భరోసా,గ్యారెంటి లను అమలు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,లేని పక్షంలో బీజేపీ పోరుబాట పడుతుందని అన్నారు.అనంతరం కుంటాలలో రమేష్ గౌడ్ టీచర్ ను ఎమ్మెల్యే పరామర్శించారు.ఓల గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం లో షెడ్లు దగ్ధం అయి నష్టపోయిన కార్పెంటర్ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు.బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కమల్ సింగ్, ఆర్ఐ రమణ, స్థానిక నాయకులు జీ వీ రమణారావు,చిన్న రెడ్డి,పిప్పెర వెంగల్ రావు,శేఖర్ రావు,జక్కుల. గజేందర్,శివ,కళ్యాని గజేందర్,గంగయ్య, గోవర్ధన్,డీలర్ వెంకల్ రావు, చరణ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నిర్బంధ అరాచక పాలక సాగుతుంది

బి.జె.ఎల్.పి ఏలేటి మహేశ్వర్ రెడ్డి..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఎక్కడ భూములు ఉన్నా వాటిని అమ్ముకుంటూ పరిపాలన చేసేందుకు తెలంగాణలో నిర్బంధ అరాచక పాలన సాగుతుందని బిజెఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజు అక్రమంగా హౌస్ అరెస్టు చేసి నిర్బంధించడం ఎంతవరకు సమంజసమని అన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం యూనివర్సిటీ భూములను అమ్ముకొని సంక్షేమ పథకాలను అమలు చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ,టిఆర్ఎస్ కుమ్ముకై రాష్ట్రాన్ని అల్లకల్లో సృష్టిస్తుందన్నారు.పోలీసుల నిర్భంధంలో పాలన సాగడం ఎక్కడ జరగలేదని ప్రజాసమ పద్ధతిలో యూనివర్సిటీ భూములను సందర్శించేందుకు వెళ్తుంటే అరెస్టు చేయడం అన్నారు.ఎట్టి పరిస్థితులలో యూనివర్సిటీకి వెళ్తామని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలను సందర్శిస్తామన్నారు.భూములు అమ్మకాలను ఆపేందుకు విద్యార్థులతో కలిసి ఉద్యమం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు.కేసులను తప్పించుకునేందుకు చెన్నైకి రెండు పార్టీల నేతలు కలిసి వెళ్లాలయి,అన్ని ఒకరికి ఒకరు సహకరించుకునే ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు.


# ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్..

ముధోల్ మండల ఇన్‌చార్జి రావుల గంగారెడ్డి..



**ప్రజాపక్షం/ముధోల్ :** ముమ్మాటికి కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని ముధోల్ మండల ఇన్చార్జి రావుల రంగారెడ్డి స్పష్టం చేశారు.అర్హులైన వారందరికీ సన్నబియ్యం అందించే పథకంలో భాగంగా మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఆయా రేషన్ షాపులలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక దిశా నిర్దేశంతో ముందుకెళ్తోందని తెలిపారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయకుండా ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అములు చేస్తోందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో సైతం రేషన్ కార్డు లేని వారికి నూతన రేషన్ కార్డులు ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించే విధంగా మార్గ నిర్దేశాలను సిద్ధం చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను అందించడమే కాంగ్రెస్ ము ఖ్య లక్షమని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అజీజ్,కిషన్ పతంగే, గోవింద్ పటేల్,ప్రేమ్ నాథ్,రెడ్డి, దిగంబర్,సాయి యాదవ్,నజీం తదితరులు పాల్గొన్నారు.

# శాలి వాహన కుమ్మరి సంఘం ఎన్నిక..



**ప్రజాపక్షం/కుంటాల :** కుంటాల మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఏర్పాటు అయింది.గౌరవ అధ్యక్షుడు గా కొత్తపల్లి బుచ్చన్న,అధ్యక్షుడు గా అమెడ సాయన్న కిరాణా, ఉపాధ్యక్షుడు గా పెద్దులు ఓల,కోశాధికారి గణేష్,అంబకం టి,రాజారామ్ గజేందర్‌లు ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు సన్మానించారు.

## నేడు బైంసాలో ఎస్‌పి జి.జానకి షర్మిల

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో నేడు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ బైంసా క్యాంపుప ఆఫీస్ లో ఫిర్యాదు దారులకు అందుబాటులో ఉంటారు. జిల్లా భరోసా సిబ్బంది.కూడా అందుబాటులో ఉంటారు.బైంసా సబ్ డివిజన్ లో ఉన్నటువంటి ఫిర్యాదు దారులు ఎస్పీకి నేరుగా ఫిర్యాదులు ఇవ్వవచ్చు అన్నారు.

## సన్న బియ్యం కార్యక్రమంలో నాయకులు,అధికారులు..



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లీ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఉగాది నుండి రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పథకం అమలు చేయడంతో లోకేశ్వరంలో,కాండ్లీ గ్రామంలలోని నాయకుల సమక్షంలో సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మోతిరామ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,పిఎసిఎస్ అధ్యక్షుడు రత్నాకర్ రావు మాజీ ఎంపీటీసీ దత్తు సర్పంచ్ సోసాని భూమన్న యూత్ అధ్యక్షుడు షఫీ పంచాయతీ గిర్దవర్ ప్రమోద్ సెక్రెటరీ నారాయణ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక ..

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** అబ్దుల్లాపూర్ గ్రామంలోని మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా తోట గంగాధర్,క్యాషియర్ గా బండారి హనుమాన్లు,సభ్యులుగా గంగాధర్‌సిద్ధు,నడిపి సాయన్న,భూమన్న ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సన్న బియ్యం ప్రారంభం..



**ప్రజాపక్షం/తానూర్ :** ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్ అన్నారు.మండలంలోని బోసి,గ్రామంలోనీ రేషన్ షాప్ నంబర్ 18 లో సన్నబియ్యం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వం అర్హులైన ప్రజలందరికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రజా పంపిణీ ద్వారా రేషన్ కార్డ్ ఉన్న వారికి ఒక వ్యక్తికి ఆరు కిలోల చొప్పున,ఇకపై ప్రతినెల దొడ్డు బియ్యంకు బదులుగా సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని అన్నారు.రేషన్ కార్డుల పై సన్న బియ్యం పంపిణీ చస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ,అని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న,సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బోసి, ఇన్చార్జి రేషన్ డీలర్ ప్రకాష్ పటేల్,ఆర్ఐ మోహన్ సింగ్,నరేష్,మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్,మాజీ సర్పంచ్ ఆనంద్, పిఎసిఎస్పీ వైస్ చైర్మన్ నాగనాథ్,మండల రేషన్ డీలర్ అధ్యక్షుడు కుల్కర్ని శంకర్ ఉపాధ్యక్షుడు సాహెబ్ రావ్,వాగ్మారే నాగేష్ సాయినాథ్,నర్సయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన నియంత పాలనా:బిజెపి ఎమ్మెల్యేలు



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయు) భూములు 400 ఎకరాలను అమ్మకానికి పెట్టడాన్ని నిరసిస్తూ బిజెపి ఎమ్మెల్యేలు ధన్‌పాల్ సూర్యనారాయణ, పాయల్ శంకర్‌లు హెచ్‌సియు పరిశీలనకు వెళుతుండగా పోలీసులు మందస్తు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది . ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల అమ్మకాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. యూనివర్సిటీ భూములు అమ్మొద్దని రియలేస్టేట్ వ్యాపారుల కబంధ హస్తలలో పెట్టొద్దని విద్యార్థులు, ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీ ఛార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం కెసిఆర్ ఒక పేట ఆస్తుల తాకట్టు పెడితే రేవంత్, కెసిఆర్ జుట్టే నుండి ఎల్లిందని ఎద్దేవా చేశారు. ఏకంగా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మకానికి పెట్టడాన్ని చూస్తే ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు. రాత్రికి రాత్రే వందల జేసీబీలతో చెట్ల కూల్చివేతలు చేస్తుంటే అక్కడున్న మూగజీవుల ఆర్తనాథాలు ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదా అని ప్రశ్నించారు. పర్యావరణ గొంతుకలపై నిర్బంధాలు విధిస్తూ హౌస్ అరెస్ట్‌లు చేస్తూ విద్యార్థులపై లాఠీఛార్జీ చేస్తూ ఒక నియంతల రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములు అమ్మొద్దని ప్రజా అవసరాలకు లైబ్రరిలు, హాస్పిటల్, స్కూల్, పార్కులు కట్టాలన్నా కాంగ్రెస్ నాయకులు నేడు అధికారంలోకి రాగానే విలువైన హైదరాబాద్ నడి బొడ్డున ఉన్న భూములపై కన్నేసి గుంట నక్క మాదిరి వ్యవహరిస్తున్నారు. గుంట నక్కల వ్యవహరిస్తున్న రేవంత్ ఈ రోజు సెంట్రల్ యూనివర్సిటీ భూములు రేపు తెలంగాణ తాకట్టు పెట్టి ఇటలీకి పారిపోతారేమోనన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు సెంటు అమ్మిన ఊరుకునేది లేదని ప్రజా ఉద్యమంగా మార్చి సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు సందర్శిస్తామంటే ఎమ్మెల్యేలపై నిర్బంధాలు విధిస్తూ అరెస్ట్ చేయడం చూస్తే ఇది ప్రజాస్వామ్యమా, నియంత పాలనా అర్థం కావట్లేదన్నారు.

## గుండెపోటుతో బిఆర్ఎస్ యువ నాయకుడు మృతి

**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ప్రముఖ న్యాయవాది వెంకటేశ్వర్ రావు దేశాయ్ కుమారుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ప్రీతం దేశాయ్ మంగళవారం మధ్యాహ్నం సమయంలో గుండె పోటుతో మృతి చెందినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రీతం దేశాయ్ కుటుంబ సభ్యులు ప్రీతం దేశాయ్ నేత్రాలను లయన్స్ క్లబ్ బోధన్‌కు నేత్రదానం చేశారు. ప్రీతం దేశాయ్ అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన రుద్రూర్ మండలంలో నేడు ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.

## పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/బోధన్:** తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పిసిసి డెలిగేట్ గంగా శంకర్ అన్నారు. బోధన్ నియోజకవర్గంలో మంగళవారం చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేశారు. బోధన్ మండలం లంగ్డాపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సన్న బియ్యం పంపిణీ సందర్భంగా టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజలకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఇప్పటి వరకు చౌక ధరల దుకాణాలు ఇస్తున్న దొడ్డు రకం బియ్యం స్థానంలో సన్న రకం బియ్యం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఒకరికి స్వల్ప గాయాలు..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని వంజర్ గ్రామంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి,మరొకరికి సల్ప గాయాలు అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వంజర్ కు చెందిన చాకపురం లచ్చన్న(72),లక్ష్మన్ చందాల రమేష్ లు ఒకె ద్విచక్రవాహనం పై ముగ్గురు అదే గ్రామంలోని మరొకరింటికి వెళుతుండగా మార్గమధ్యలో కుక్కలు అడ్డం రావడంతో వాహనం నడుపుతున్న రమేష్ సదంగా బ్రేక్ వేయడంతో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది.రమేష్ కు సల్ప గాయాలు కాగా లచ్చన్నకు తీవ్ర గ్రాయాలు అయ్యాయి.లక్ష్మన్ కు ఎటువంటి గాయాలు కాలేదు.గాయపడ్డ లచ్చన్న ను నిర్మల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాపు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సురకంటి చిన్నారెడ్డి



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని మంగళవారం మండలంలోని చేపూర్, పల్లె రెండు గ్రామాల్లో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు సురకంటి చిన్నారెడ్డి లబ్ధిదారులకు స్వయంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారిజీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు. ఈ పథకం ద్వారా అర్హతగల కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా పొందేలా చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని అందరి సహకారంతో సజావుగా విజయవంతం చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చేపూర్ పల్లె గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్, రామ్‌సన్, మాజీ ఎంపిటిసి జన్నెపల్లి గంగాధర్, ఉపాధ్యక్షులు దర్మయ్య, చిట్యాల పోశెట్టి, విడిసి అధ్యక్షుడు ఎస్.రవి, ఆది సంతోష్, ఆరె రాజు, సాయాగౌడ్, దేవరాజు, కొంపల్లి సుధాకర్, లింబాద్రి గౌడ్, కటికె లక్ష్మణ్, సొక్కం సంజీవ్, అజీమ్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మోర్తాడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల రాములు



**ప్రజాపక్షం/మోర్తాడ్:** అన్నీ వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు పేర్కొన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం దొన్‌పాల్ గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన సన్న బియ్యం పథకాన్ని ముత్యాల రాములు చేతుల మీదుగా ప్రారంభించి, ఆయన మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేదలకు నిజమైన ఆహార భద్రత కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. శ్రీమంతులే కాకుండా పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశ్యంతో ప్రతి పేదవానికి నాణ్యమైన బియ్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సన్న బియ్యం పంపిణీ వల్ల పేదలకు ఎంతగానో లబ్ధి జరుగుతుందని, దీనికి ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పర్సా దేవన్న, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొండూరులో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం / నందిపేట్ :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నందుకు మంగళవారం నందిపేట్, కొండూరు గ్రామాలలో ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కొండూరులో సన్నబియ్యంను డిసిసి డెలిగేట్ సామల దేవిదాస్ గౌడ్ పంచారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు గంగా సాయిలు, శ్యాంరావు, జీవన్, సంజీవ్, సుధాకర్, జాలయ్య, కరీం, లింగోజి, భూమేష్, మంద మహిపాల్, మన్నే సాగర్, అమీర్ జావేద్, దేవేందర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన కాంగ్రెస్



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ నాయకులు నిత్యవసర దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు వారికి ఉచితంగా ఈ బియ్యాన్ని రేషన్ లబ్ధిదారులకు అందజేశారు. అయిలాపూర్ గ్రామంలో మీసాల సుదర్శన్, లక్ష్మీ నారాయణ, ఎర్రేటి రాజు, చంద్రయ్య, నందిపేట్‌లో మంద మహిపాల్ తదితర నాయకులు బియ్యం పంపిణీ చేశారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని యువజన కాంగ్రెస్ కమిటీ కార్యాచరణ చేపట్టింది. మంగళవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్‌గౌడ్ అధ్యక్షతన మొదటి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగిన తర్వాత మొదటిసారి నూతన కార్యవర్గ సమావేశం కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా జిల్లా ఇన్‌చార్జిలు రంగనాథ్, వెంకటరామారావులు హాజరై మాట్లాడారు. యువజన కాంగ్రెస్ పార్టీలో పునాది లాంటిదని పార్టీ తీసుకునే ప్రతి కార్యక్రమంలో ముందుండాలన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని తీర్మానం చేశారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నప్పుడే గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ మనుగడ కొనసాగుతుందని పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేస్తున్న అభివృద్ధి పనులను అమలు చేస్తున్న పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో విక్కీ యాదవ్, నరాల నిహార్, అనుపాల్ కిరణ్, నరేందర్ గౌడ్, ఆదిత్య పాటిల్, ఇర్ఫాన్, రాజుగౌడ్, రాషేద్, ముద్ద సిర్, అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష

**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో ఏసిపి శ్రీనివాస్, పట్టణ సిఐ వెంకట్ నారాయణ సూచనల మేరకు పోలీస్ సిబ్బంది స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనం నడిపించిన పోతంగల్ గ్రామానికి చెందిన మారుతిని అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో హాజరు పర్చామని పట్టణ సిఐ తెలిపారు. దీంతో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి మద్యం తాగి వాహనం నడిపిన మారుతికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు పట్టణ సిఐ వెంకట్ నారాయణ తెలిపారు.

## మూడు మండలాల్లో 65 వరికొనుగోలు కేంద్రాలు మంజూరు

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్, మాక్లూ ర్, డొంకేశ్వర్ మండలాల్లో ఈ యాసంగి సీజన్‌కు 65 వరి కొనుగోలు కేంద్రాలు మంజూరు చేసింది. నందిపేట్ మండలంలో 17 మహిళాసంఘాలకు, 8 ప్రాథమిక సహకార సంఘాలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాయి. మాక్లూ ర్ మండలంలో 18 మహిళా సంఘాలకు, 2 మెప్మా, 9 సింగిల్ విండోలు డొంకేశ్వర్ మండలంలో 5 మహిళా సంఘాలకు, 6 సహకార సంఘాల ఆధ్వర్యంలో వరి కొను గోలు కేంద్రా లు రెండు రోజుల్లో ప్రారంభం కానున్నాయి. రై తులు ధాన్యం అమ్మకానికి ఎదురుచూస్తున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాల న్నారు. కార్యక్రమంలో నాయకులు నా రాయణ రెడ్డి, వెంకటరెడ్డి, డైరెక్టర్లు బండి సాయిలు యాదవ్, బండి సాయిలు, సం తోష్, సొసైటీ కార్యదర్శి మనోహర్, రైతు లు తదితరులు పాల్గొన్నారు.

## కామోల్ లో వైభవంగా సామూహిక కుంకుమార్చన..



**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలంలో కామోల్ గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీరామనవమి నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా కుంకుమార్చన నిర్వహించారు.హరిమౌనస్వామి రోటి గూడ,ఆలయ అర్చకుడి నరసింహరావు జోషి ఆధ్వర్యంలో కార్యక్రమం వైభవంగా కొనసాగింది.మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు.రోజు ఉదయం 4 గంటలకు కాకడ హారతి భజన కీర్తన కార్యక్రమం కొనసాగుతున్నాయి.

# అంగన్వాడి బడి భవనం టీచర్లు లేక విద్యార్థుల అవస్థలు...

**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం మండలం లోని సొద్దాం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం భవనం లేక టీచర్ లేక అంగన్వాడీ విద్యార్థుల గందర గోళం ఉన్నదని గ్రామస్తులు వాపోతు న్నారు.ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లా డుతూ అంగన్వాడీ కేంద్రం భవనం శిథిలావస్థ కు చేరడంతో ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్లో విద్యార్థు లకు ఉంచడం జరుగుతుందని ఒక నూతనన భవనం ప్రభుత్వం మంజూరు చేస్తే ప్రభుత్వ పాఠశా లలోనే బాగుంటుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే అంగన్వాడీ టీచర్ లేక విద్యార్థులకు ఏమి విద్యా బోధన చెప్పలేని పరిస్థితి ఉందని టీచర్ ని నియ మిస్తే బాగుంటుందని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో టీచర్ లేదు,అలాగే కనకాపూర్ లో ఆయా లేదు గడ్ చందాలో ఆయా లేదు.లక్ష్మీ నగర్ తాండ ఆయా లేదు,ఇన్ని గ్రామాలలో టీచర్ల కొరత ఆయాల కొరత ఉంది అధికారులు నాయకులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.




## నిజామాబాద్‌లో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఆటిజం ఉన్న పిల్లలకు సమాజం, ఉపాధ్యాయులు, వైద్య నిపుణులు కలిసికట్టుగా మద్దతుగా నిలవాల్సిన అవసర ముందని ఇండియన్ సైకియా టిక్ సొసైటీ డాక్టర్ విశాల్ అన్నారు. మంగళవారం ఖలీల్ వాడిలో డాక్టర్ విశాల్ చైల్డ్ గైడెన్స్ క్లినిక్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆటిజం ఏప్రిల్ 2ను పురస్కరించుకొని అవగా హన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ జీవన్‌రావు ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ విశాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు సమయానికి వైద్య సలహా తీసుకోవడం, ఆటిజం స్పెక్ట్రమ్ డిసార్డర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రారంభదశలో గుర్తించడం, సరైన చికిత్స అందించడం వంటి అంశాలపై ఆటిజం బాధిత పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

**ఆటిజం లక్షణాలు**

భావ వ్యక్తీకరణలో లోపం, సామాజిక పరిచయం సమ స్యలు, పరిసరాలలో మార్పుల పట్ల అత్యధిక సున్నితత్వం కలిగి ఉంటారన్నారు. పిల్లల మానసిక ఆరోగ్యంపై అవగా హన పెంచడానికి డాక్టర్ విశాల్ చైల్డ్ గైడెన్స్ క్లినిక్ ఎల్ల ప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పోలీసు ఆఫీసర్ జీవన్‌రావు, ఆధ్యాత్మిక కార్యకర్త చిరంజీవాచార్యులు సహా అనేకమంది వైద్యులు, తల్లిదం డ్రులు, పాల్గొన్నారు.

## పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండ లంలో ప్రారంభమైన సన్న బియ్యం పంపిణీ రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని పలు వురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో గల రేషన్ షాపుల్లో తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారం భించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క, సుదర్శన్ రెడ్డి ల చిత్ర పటా లకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలో రేషన్‌కార్డుదా రులకు ఉచితంగా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం ప్రారం భించడం జరిగిందని, ఆహార భద్రతా కార్డులు కలిగిన వారికి ఇప్పటి వరకు ఇస్తున్న దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయనున్నామన్నారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న బియ్యంలో 85శాతానికి పైగా దుర్విని యోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని, దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్య తరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు కిలో రూ. 10నుంచి 13రూపాయాలకు విక్రయించడం, లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొత్తం తీసుకొని వెళ్లడం జరిగేదని ఇప్పుడా పరి స్థితి ఉండదన్నారు.

రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ పేద లకు ఓ వరం వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్ ధన్వాల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, నాయకులు బిల్ల రామ్మోహన్, ఎల్లయ్య యాదవ్, ఈరంటి లింగం, రాజశేఖర్, రాధాకిషన్ గౌడ్, కిషోర్, రవి కుమార్, కామప్ప, ఆకారం సాయిలు, జహీ రోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## షకీల్ బియ్యం ఎగవేత కేసులో కొత్త మలుపు

### రూ.120 కోట్ల విలువైన బియ్యం గాయాబ్

### హైకోర్టు ఆశ్రయించిన మిల్లర్ కిషోర్



**ప్రజాపక్షం/బోధన్:** బీఆర్ఎస్ పార్టీ బోధన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ బియ్యం ఎగవేత కేసులో కొత్త మలుపు నెల కొంది. ప్రభుత్వం ఇచ్చిన వడ్ల ఎగవేతకు మాజీ ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం విఫలమైంది. ప్రభుత్వానికి అప్పగించాల్సిన కస్టం మిల్లింగ్ రైస్ ను మాయం చేసి షకీల్ తన మిల్లులోని బియ్యం బకాయి లేమీ లేవని కప్పి పుచ్చడానికి చేసిన అక్రమ బియ్యం బదిలీ వ్యవహారం బెడిసి కొట్టింది. షకీల్ తన రైస్ మిల్లు నుంచి తన మిల్లులకు ధాన్యం తరలించినట్లు అధికారులు తప్పుడు పత్రాలు సృష్టించారని, తన సంతకాలు ఫోర్జరీ చేశారని నిజామా బాద్ జిల్లా వర్ని మండలానికి చెందిన రైస్ మిల్లర్ బోయపాటి కిషోర్ హై కోర్టును ఆశ్రయించారు. కిషోర్ హై కోర్టులో జరిపిన న్యాయ పోరాటం ఫలితంగా బండారం బయటపడింది. ప్రభుత్వం ఇచ్చిన వడ్లను బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ గయాబ్ చేసేందుకు సహకరించిన నిజామాబాద్ జిల్లా గతంలో పని చేసిన అధికారులకు అదనపు కలెక్టర్‌గా పని చేసిన చంద్రశే ఖర్, డిసిఓగా పని చేసిన చంద్ర ప్రకాష్, డిప్యూటీ తహసీల్దార్ నిఖిల్ రాజు లపై హై కోర్టు ఆదేశాల మేరకు వర్ని పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ ఎమ్మెల్యే షకీల్ కు క్లీన్ చీట్ ఇచ్చేందుకు అక్రమ బదిలీ దొంగ పత్రాలు సృష్టించిన అధికారులపై కేసులు నమోదు అయ్యాయి.

## జాన్కంపేట్ సొసైటీలో రైతుల సమావేశానికి ఆహ్వానం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ సొసైటీ ఆవరణలో రైతుల సమావేశం ఏర్పాటు చేయ నున్నట్లు సొసైటీ చైర్మన్ మిద్దె నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు బుధవారం ఉదయం 10గంటలకు 2025 రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయమై స్థానిక రైతు లతో ఈ సమావేశంలో చర్చిస్తామన్నారు. సమావేశానికి రైతులం దరూ హాజరు కావాలని ఆయన కోరారు.

## అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందుతాయి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ మహ్మద్‌నగర్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహ్మద్‌నగర్ మండలంలోని దూప్‌సింగ్‌తాండాలతో ఆయన రేషన్ షాపు ద్వారా అర్హులైన లబ్ధిదారులకు సన్నవతాండాలో ఆయన అర్హులైన రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరాస ప్రభుత్వం పదేండ్ల పాలనలో రేషన్ కార్డులపై సన్నబియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమయ్యారే తప్పా ఇవ్వలేదని, కేవలం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు సన్నబియ్యం అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సవాయిసింగ్, నాయకులు బలరాం, సత్రు, రాజు, ఓంకార్, శ్రీను, గంగారాం, జైపాల్, సంతోష్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.